NE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 205
సోమవారం 03 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

# యువతే దేశానికి మహాబలం.. వారే ప్రగతి ప్రదాతలు: మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 02)

భారతదేశం వేగంగా ప్రగతి సాధించడానికి యువ నాయకత్వమే కారణమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటకలోని మైసూరులో రామకృష్ణ ఆశ్రమం నేతృత్వంలో నిర్మించిన స్వామి వివేకానంద సాంస్కృతిక యువకేంద్రం, వివేకానందుడి స్మారకాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ చైతన్యానికి ఆత్మగా నిలిచారని కీర్తించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన స్వామి వివేకానంద ఇతరుల కోసం బతకటం ఎలాగో యువతకు నేర్పారని గుర్తుచేశారు. మొబైల్ ఫోన్ల తయారీలో, అంకురాలు, సెమీకండక్టర్, ఏఐ, డీప్‌టెక్ రంగాల్లో భారతదేశం ప్రపంచంతో పోటీ పడుతోందంటే, ఇటీవల అంతరిక్షంలో తొలి ప్రైవేటు ఉపగ్రహాన్ని పంపగలిగామంటే.. అందుకు యువ శాస్త్రవేత్తల నైపుణ్యమే కారణమన్నారు. విద్యావంతులైన యువతే.. జాతి నిర్మాణానికి బలమైన పునాది అని స్వామి వివేకానంద నమ్మేవారని విపులీకరించారు. బానిస సంకెళ్లు తెంచుకుని..: నవభారత యువత ఒకప్పుడు బానిస సంకెళ్లలో చిక్కుకున్నా.. నేడు ప్రపంచ ప్రగతిలో భాగస్వామిగా మారిందని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. నవతరంలో క్రీడాస్ఫూర్తిని నింపిన వివేకానంద ఆశయాన్ని నెరవేర్చే దిశగా నేడు ఖేలో ఇండియా, యువ క్రీడా కార్యక్రమాలతో ఇస్తున్న ప్రోత్సాహం మహిళల్లోనూ క్రీడాప్రతిభ సత్తా చాటేందుకు దోహదపడుతోందన్నారు. అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహాన్ని చెక్కిన శిల్పి అరుణ్ యోగిరాజ్ పాలరాతితో చెక్కిన ఒకటిన్నర అడుగుల ఎత్తు వివేకానందుని విగ్రహాన్ని రామకృష్ణ మఠం ప్రతినిధులు ప్రధానికి ఈ సందర్భంగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్, ముఖ్యమంత్రి డీకే శివకుమార్, రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి గౌతమానంద, మైసూరు ఎంపీ యదువీర్ ఒడయార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అదనపు పన్నుల వాటా కేటాయింపు..

**కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు**

**ఏపీకి కేంద్రం నుంచి రూ.4,597 కోట్ల అదనపు పన్నుల వాటా విడుదల**

**నిధులు కేటాయించినందుకు ప్రధానికి, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల అవుతుంది. అయితే, ఈసారి గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అదనపు పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ప్రజల ▶2లో

# ఏపీలో ఇంటింటికీ టీడీపీ



- ●ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు.. ప్రభుత్వంపై విశ్వాసానికి నిదర్శనమన్న లోకేశ్
- ●7 రోజుల్లో 17.61 లక్షల కుటుంబాలను కలిసిన కూటమి శ్రేణులు
- ●ఆదివారం సెలవు రోజైనా 3 లక్షలకు పైగా గృహాలను సందర్శించిన నేతలు
- ●టెలీకాన్ఫరెన్స్ ద్వారా పురోగతిని సమీక్షించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- ●టెక్నాలజీతో కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నారా లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)

ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ టీడీపీ -- 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి--సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఏడు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,61,197 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు.

ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం విరామం తీసుకోకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడో రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో ప్రభుత్వం రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను గణాంకాలతో సహా తెలియజేశారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సెలవు రోజు కూడా కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. మరోవైపు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఆదివారం కూడా విశేష ఉత్సాహంతో పాల్గొనడం, ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తుంటే ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందని లోకేశ్ అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వ పనితీరును వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఈ కార్యక్రమం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టును ఐదేళ్లు ఆపింది జగనే!: పెమ్మసాని ఫైర్

**భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్‌పై వైసీపీ వాదనలను తీవ్రంగా ఖండించిన కేంద్రమంత్రి పెమ్మసాని**

**కోర్టు కేసులతో ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసింది జగనేనని ఆరోపణ**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 02)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఘనత తమదేనంటూ వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. ఆ ప్రాజెక్టును నిర్మించడం కాదు కదా, ఐదేళ్ల పాటు ఉద్దేశపూర్వకంగా అడ్డుకొని, కాలయాపన ▶2లో

# యుద్ధానికి బ్రేక్.. ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్



**ఇరాన్‌పై జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ప్రకటించిన ట్రంప్**

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 02)

ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ▶2లో

# ఏపీ-ఆస్ట్రేలియా మధ్య కుదిరిన 4 ఒప్పందాల డీటెయిల్స్ ఇవిగో!

**ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు**

**ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)

ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు సాకారమయ్యాయి.

1. ఐఐటీ తిరుపతిలో సోలార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

మొదటి ఒప్పందం ప్రకారం, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్, ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ కలిసి ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం. ఈ సెంటర్‌లో అధునాతన సోలార్ పీవీ తయారీ, ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై పరిశోధనలు ▶2లో

# ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?: జగన్

**రాష్ట్రంలో అరాచక పాలన పరాకాష్టకు చేరిందని జగన్ విమర్శ**

**ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారని ఆగ్రహం**

**సీదిరి అప్పలరాజు, ముస్తఫాలపై అక్రమ కేసులు బనాయించారని ధ్వజం**

**ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చడానికే దాడులు, అరెస్టులని విమర్శ**

**ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసిన జగన్**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 02)

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన

# స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించడం కాదు: డోభాల్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 02)



స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించడం కాదని జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ వ్యాఖ్యానించారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగా దక్కిన స్వాతంత్ర్యాన్ని బాధ్యతగా కాపాడుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. శనివారం పుణెలో ప్రతిష్ఠాత్మక లోక్‌మాన్య తిలక్ జాతీయ అవార్డు స్వీకరించిన అనంతరం డోభాల్ మాట్లాడుతూ... ఇటీవలి పరిణామాలపై పరోక్షంగా స్పందించారు. "భారత్ ఎప్పుడూ ఇప్పుడు ఉన్నట్టుగానే ఉందని యువత పొరబడుతూ ఉండవచ్చు. ఇష్టం వచ్చిన రీతిగా ప్రవర్తించడమే స్వేచ్ఛగా భావిస్తూ ఉండవచ్చు. స్వాతంత్ర్యం అంటే అర్థం అది కాదు. తిలక్‌లాంటి నేతల త్యాగఫలంగా ఈ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాం. చరిత్రలో అత్యంత అరుదైన అవకాశం ఇప్పుడు మన దేశం ముందుంది. దాన్ని చేజారనివ్వొద్దు" అని డోభాల్ యువతరాన్ని అభ్యర్థించారు. అంతకు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆయనకు లోకమాన్య తిలక్ స్మారక ట్రస్టు స్థాపించిన అవార్డును ప్రదానం చేశారు. భారత విదేశీ విధానాన్ని బలోపేతం చేయడంలో డోభాల్ కీలక పాత్ర పోషించారని అమిత్ షా ఈ సందర్భంగా కొనియాడారు.

## ఎడ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 2)**

వలేటివారిపాలెం మండలం శామీరపాలెం (కూనిపాలెం) గ్రామంలో గంగమ్మ తల్లి తిరుణాల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రకాశం, బాపట్ల జిల్లాల స్థాయి ఎడ్ల పందేలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. మొత్తం ఏడు జతల ఎడ్లు, ఈ పందేలలో పాల్గొన్నాయి. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, రైతులు ఈ పందేలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా రైతు కుటుంబాల్లో ఎద్దులు కుటుంబ సభ్యులులాంటివని, పండుగ వాతావరణంలో ఇలాంటి పందేలు నిర్వహించటం ఆనందంగా ఉందని అన్నారు. పల్లెల్లో రైతుల ఆచార సంప్రదాయాలను తప్పకుండా కొనసాగించాల్సిన అవసరం ఉందని, అప్పుడే నేటి తరానికి వాటిపై అవగాహన కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, మాజీ సర్పంచ్ నవులూరి రాజా రమేష్, గ్రామ నాయకులు అనుమోలు సుధాకర్, నేతి నరసింహం, మానికొండ మాధవరావు, తాటికొండ రమణయ్య, ఘట్టమనేని మాల్యాద్రి, చెంచునాయుడు, క్లస్టర్ ఇంచార్జి కాకుమాని హర్ష, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు శివ సాయి మందిరంలో వైభవంగా 'వాసవి క్లబ్' ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 2)**

స్థానిక శివ సాయి మందిర ప్రాంగణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం' వేడుకలను ఆదివారం అత్యంత కోలాహలంగా, పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ మైదుకూరు శాఖ ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




నిస్వార్థమైన అనుబంధానికి ప్రతీక స్నేహం :

ఈ సందర్భంగా క్లబ్ నాయకులు మాట్లాడుతూ మానవ సంబంధాలలో స్నేహబంధం అత్యంత పవిత్రమైనదని, కష్టసుఖాల్లో తోడుగా నిలిచే మిత్రులే జీవితానికి అసలైన బలమని పేర్కొన్నారు. క్లబ్ ద్వారా సమాజ సేవలు అందిస్తూనే, సభ్యులందరి మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సభ్యులందరూ ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకుని, తీపి పదార్థాలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పరస్పర సహకారం, సేవారంగంలో ముందుకు సాగడమే లక్ష్యంగా వేడుకలు ఉత్సాహపూరిత వాతావరణంలో సాగాయి. ప్రెసిడెంట్ సంధిపూటి సతీష్ కుమార్, జోన్ చైర్మన్ కరమలపూటి జ్యోతి, రీజనల్ చైర్మన్ వంకదారి రవి, క్యాబినెట్ సెక్రెటరీ పబ్బతి గోపాల్, నూకల సత్యనారాయణ, కర్లపూడి సుబ్బరాయుడు, జూటూరు బాల వీరయ్య, చింతకుంట కేశవ్, వాకాటి వెంకట కృష్ణయ్య, కొప్పరపు ఆనంద్, చింతకుంట కిషోర్, బచ్చు శ్రీదేవి, వీరితో పాటు క్లబ్ కార్యవర్గ సభ్యులు, శివ సాయి మందిర కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు విశేషంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## మొదటిపేజీ తరువాయి

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టును ఐదేళ్లు ఆపింది జగనే!: పెమ్మసాని ఫైర్

చేసి, ఉత్తరాంధ్ర అభివృద్ధిని దెబ్బతీసిన పాపం పూర్తిగా జగన్ ప్రభుత్వానిదేనని ఆయన ఘాటుగా విమర్శించారు. భోగాపురం ప్రాజెక్టు వెనుక ఉన్న వాస్తవాలను ఆయన మీడియా సమావేశంలో వివరించారు. ఈ ప్రాజెక్టు ఆలోచన దగ్గరి నుంచి పూర్తి చేసే వరకు టీడీపీ, కూటమి ప్రభుత్వాలదే కీలక పాత్ర అని, ఇందులో వైసీపీ క్రెడిట్ ఏమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు.

**దార్శనికత టీడీపీది.. అడ్డంకులు వైసీపీవి**

విభజిత ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాద్ తరహాలో ఒక ప్రపంచ స్థాయి అంతర్జాతీయ విమానాశ్రయం అవసరమని 2015లోనే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు బలంగా ఆకాంక్షించారని పెమ్మసాని గుర్తుచేశారు. కేవలం ప్రయాణికుల కోసమే కాకుండా, లాజిస్టిక్స్, ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్రను తీర్చిదిద్దాలనే భారీ లక్ష్యంతో 2700 ఎకరాల్లో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. ప్రభుత్వం నిర్వహించిన బిడ్డింగ్‌లో జీఎంఆర్ సంస్థ ముందుకొచ్చిందని, ఆ ప్రాంతంపై అభిమానంతో, చంద్రబాబుపై గౌరవంతో వారు ఈ బృహత్కార్యానికి సిద్ధపడ్డారని తెలిపారు. 2019 నాటికి టీడీపీ ప్రభుత్వం 2200 ఎకరాల భూసేకరణ పూర్తి చేసిందని, అయితే మిగిలిన 500 ఎకరాల సేకరణకు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగనే అడ్డుపడ్డారని పెమ్మసాని సంచలన ఆరోపణలు చేశారు. "ఆయన తన అనుచరులతో రైతులను రెచ్చగొట్టి, కీలకమైన రన్‌వే ప్రాంతంలో భూములకు సంబంధించి కోర్టుల్లో కేసులు వేయించారు. దీనివల్ల ప్రాజెక్టు ముందుకు సాగకుండా ఆగిపోయింది" అని ఆయన వివరించారు.

**ఐదేళ్లలో జగన్ చేసిందేంటి?**

2019లో అధికారంలోకి వచ్చాక, జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగవంతం చేయడానికి బదులు, మరింత జాప్యం చేసిందని పెమ్మసాని విమర్శించారు. తానే అడ్డుకున్న 500 ఎకరాల్లో కేవలం 300 ఎకరాలను, అదీ తన అనుచరులకు ఎక్కువ నష్టపరిహారం వచ్చేలా "మేనేజ్" చేసి సేకరించారని, నిజమైన రైతులకు న్యాయం జరగలేదని ఆరోపించారు.

పోలవరం ప్రాజెక్టును రీ-టెండరింగ్ పేరుతో ఎలాగైతే నిర్వీర్యం చేయాలని చూశారో, అదే తరహాలో భోగాపురంలోనూ అవినీతి జరిగిపోయిందంటూ రీ-టెండరింగ్ డ్రామాకు తెరలేపారన్నారు. అయితే, అంతర్జాతీయ టెండర్లలో మళ్లీ జీఎంఆర్ సంస్థే నంబర్ వన్‌గా నిలిచిందని, పాత షరతులతోనే ఒప్పందం కుదిరిందని, ఈ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం సాధించింది కేవలం ప్రాజెక్టును ఆలస్యం చేయడమేనని ఎద్దేవా చేశారు.

**ఉత్తరాంధ్ర యువతకు తీరని నష్టం**

ఈ ప్రాజెక్టు గనుక మూడేళ్ల క్రితమే పూర్తయి ఉంటే, ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,000 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించేవని పెమ్మసాని ఆవేదన వ్యక్తం చేశారు. "నెలకు రూ.20,000 జీతంతో ఒక్కొక్కరు ఐదేళ్లలో రూ.10 లక్షల ఆదాయం కోల్పోయారు. ఎకరాకు అదనంగా రెండు లక్షలు వస్తాయని ఆశ చూపి, వారి జీవితాల్లో రూ.10 లక్షలు నష్టం చేసిన పాపం జగన్‌ది కాదా? ఇది వాస్తవం కాదంటే దమ్ముంటే చర్చకు రావాలి" అని ఆయన సవాల్ విసిరారు.

**కూటమి వచ్చాకే వేగం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారని పెమ్మసాని తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దాదాపు 10 సార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి, సమీక్షలు జరిపి మిగిలిన అడ్డంకులను తొలగించారన్నారు. కనెక్టివిటీయే లేని ఎయిర్‌పోర్ట్‌ను హడావుడిగా ప్రారంభించారని వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ.. "ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ఒక్కటంటే ఒక్క రోడ్డు వేశారా? మీరేమీ చేయకుండా ఇప్పుడు విమర్శిస్తారా? మేము వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన 5 రోడ్ల నిర్మాణం చేపట్టాం. మిగిలిన రెండు కూడా త్వరలోనే పూర్తి చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

ప్రారంభంలో ప్రజలకు కొంత అసౌకర్యం ఉన్నప్పటికీ, భవిష్యత్తులో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ తరహాలో భోగాపురం చుట్టూ అద్భుతమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుందని, ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద భోగాపురం ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ దార్శనికతకు, పట్టుదలకు నిదర్శనమని, వైసీపీ పాత్ర కేవలం విధ్వంసం, కాలయాపన మాత్రమేనని పెమ్మసాని తేల్చిచెప్పారు.

## యుద్ధానికి బ్రేక్.. ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్

ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి సంబంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచుకున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం.. హర్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు.గత ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ఈ ఒప్పందం పూర్తి చేసే ప్రయత్నంలో అమెరికాతో చేతులు కలిపేందుకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.మరోవైపు, అమెరికా ఎలాంటి సాహసోపేత చర్యలకు పాల్పడవద్దని టెహ్రాన్ ఈ వారాంతంలో తీవ్రంగా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై కొత్త దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను నిజం చేస్తే, నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. శనివారం టర్కీ, పాకిస్థాన్, సౌదీ అరేబియా ఉన్నతాధికారులతో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా 'అస్థిరపరిచే చర్యల' వల్ల కలిగే పరిణామాల గురించి ఆయన చర్చించారు. ఏదైనా దురాక్రమణకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, తమ దేశంలోని పలు కీలక కేంద్రాలపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను ధ్వంసం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది.

## ఏపీ-ఆస్ట్రేలియా మధ్య కుదిరిన 4 ఒప్పందాల డీటెయిల్స్ ఇవిగో!

జరుగుతాయి. సోలార్ సెల్ ఫిజిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్, వాఫరింగ్ టెక్నాలజీస్ వంటి అంశాలపై కరిక్యులమ్, శిక్షణా కార్యక్రమాలను ఖచ్చితంగా రూపొందించి సహకారం అందిస్తుంది.

**2. సమ్మిళిత విద్య బలోపేతం కోసం**

రెండో ఒప్పందం సమ్మిళిత విద్యపై దృష్టి సారించింది. యూఎన్ఎస్‌డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం దీని ముఖ్య ఉద్దేశం. స్పెషల్ ఎడ్యుకేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, రాష్ట్ర విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా వనరులను రూపొందిస్తారు.

**3. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై పైలట్ ప్రాజెక్ట్**

మూడో ఒప్పందంలో భాగంగా ఏపీ ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి రాష్ట్రంలోని ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణే దీని లక్ష్యం. ప్రత్యేకంగా రూపొందించిన వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సలహాలు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్టును ఉచితంగా అమలు చేయనున్నారు.

**4. నైపుణ్యాభివృద్ధికి డీఎల్ఎస్‌తో భాగస్వామ్యం**

నాలుగో ఒప్పందం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ మధ్య కుదిరింది. వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ఇరు సంస్థలు కలిసి పనిచేస్తాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించి, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం దీని ప్రధాన లక్ష్యం.ఈ ఒప్పందాలకు ముందు ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. ఏపీలో ఉన్న అవకాశాలను సీఎం వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా.సత్యనారాయణ్, చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అదనపు పన్నుల వాటా కేటాయింపు..

తరఫున ధన్యవాదాలు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. ఈ సహకారం రాష్ట్ర పురోగతికి గొప్పగా దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అందిన ఈ అదనపు నిధులు, రాష్ట్రంలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ఊతమిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?: జగన్

మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.ఆలూరు బీసీ ఎమ్మెల్యే విరూపాక్షిని అర్ధరాత్రి అరెస్ట్ చేసిన తీరుపై జగన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "ప్రజలెన్నుకున్న ఎమ్మెల్యే విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా? అర్ధరాత్రి 2:45 గంటలకు వందలాది పోలీసులతో ఇంటిపై దాడి చేసి, తలుపులు బద్దలుకొట్టి అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని జగన్ నిలదీశారు. చిప్పగిరి మండలం నేమకల్లులో టీడీపీ శ్రేణులు తమ పార్టీ నాయకుడి ఇంటిపై దాడి చేయగా, ప్రాణభయంతో ఆ కార్యకర్త ఎమ్మెల్యేకు ఫోన్ చేశాడని జగన్ వివరించారు. బాధితుడికి అండగా నిలబడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపైనే టీడీపీ వారు రాళ్లతో దాడి చేశారని, ఈ ఘటనలో ఆయన సోదరుడు గాయపడ్డాడని తెలిపారు. వాస్తవానికి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాల్సింది పోయి, బాధితుడైన ఎమ్మెల్యేపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమని అన్నారు. అర్ధరాత్రి పోలీసులు జరిపిన దౌర్జన్యం బయటకు రాకూడదనే భయంతోనే ఎమ్మెల్యే ఇంట్లోని సీసీటీవీ హార్డ్‌డిస్క్‌లను తీసుకెళ్లారని, సాక్ష్యాలను కాపాడాల్సిన పోలీసులతోనే సాక్ష్యాలను మాయం చేయిస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు.ఇదే తరహా రాజకీయ కక్ష సాధింపు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని జగన్ విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ మహ్మద్ ముస్తఫా, ఆయన కుమారుడిపై కూడా వ్యాపార వివాదాన్ని అడ్డుపెట్టుకుని కిడ్నాప్ కేసు బనాయించారని, పోలీసులకు అప్పగించిన వ్యక్తిని కిడ్నాప్ చేశారని కేసు పెట్టడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు.ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ అక్రమ అరెస్టులు, దాడులకు పాల్పడుతున్నారని జగన్ అన్నారు. డీఎస్సీ-2025 అక్రమాలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.9,500 కోట్ల విద్యా, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేల భృతి హామీ ఏమైందని నిలదీశారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడుతోందన్నారు. "అధికారం, పోలీసు బలం శాశ్వతం కాదు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అర్ధరాత్రి అరెస్టులు చేసినా వైసీపీ వెనక్కి తగ్గదు. బాధితులకు అండగా నిలుస్తూ అరాచక పాలనపై పోరాటం కొనసాగిస్తాం" అని జగన్ స్పష్టం చేశారు.

## ఏపీజిఇఏ జిల్లా నూతన అధ్యక్షులు జివివి రాఘవరెడ్డి

### ఉద్యోగులకు రక్షణగా నిలుస్తున్న ఏకైక సంఘం
### రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ జి నాగ సాయి
### ఏపీజీఇఏ కార్యవర్గ సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవం




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 2)**

బాపట్ల నగరంలోని సూర్యకాళి ఫంక్షన్ ప్లాజా సమావేశ మందిరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. జిల్లా అధ్యక్షులుగా జివివి రాఘవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చేపట్టిన ఎన్నికలకు అధికారిగా రాష్ట్ర కార్యదర్శి జి కిషోర్ కుమార్, పరిశీలకులుగా జి నాగసాయి, అసిస్టెంట్ ఎన్నికల ఆఫీసర్గా సిహెచ్ కిరణ్ కుమార్‌రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో 18 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి జి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వ ఆదేశాలను సంఘ నాయకులు తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాడిన నూతన సంఘ కార్యవర్గం సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**నూతన జిల్లా కమిటీ :** జిల్లా అధ్యక్షులుగా జివివి రాఘవరెడ్డి, కార్యదర్శిగా జి రవికుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మారుతి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా జె శ్రీలక్ష్మి, పి తులసీరామ్, కెవి రమణమ్మ, కె జయరామిరెడ్డి, కె శ్రీనివాసరెడ్డి, సిహెచ్ జనార్ధన్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి జ్యోతి, సంయుక్త కార్యదర్శిగా ఎస్డి నజరీన్, ఎం శ్రీనివాసులు, బి శ్రీకాంత్‌రెడ్డి, పుల్లారావు, రవిచంద్ర, రోశయ్య, పి భాను ప్రకాష్, కోశాధికారిగా సందీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి అతిధులు, తోటి ఉద్యోగులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి-సంక్షేమం



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 2)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సూచన మేరకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పథకాల గురించి డోర్ టు డోర్ కార్యక్రమం భాగంగా 61 బూత్ ఇన్చార్జి జేడీ బాబు ఆధ్వర్యంలో కూటమి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో 10వ యూనిట్ ఇన్చార్జి సయ్యద్ నూరుల్లా ఖాద్రి, కుటుంబ సాధికార సభ్యులు రవి పాల్గొన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

03.08.26    సోమవారం


# ఆకాశాన్ని మించిన అభిమానం...

నీతి... నిజాయితీకి నిలువెత్తు రూపం అన్నా రాంబాబు

అన్నాకు బ్రహ్మరథం....

అంబరాన్ని తాకిన అన్నా జన్మదిన వేడుకలు...

వేలాదిమంది అభిమానులు హాజరై

శుభాకాంక్షలు తెలియజేసిన వైనం....



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 2)**

అభిమానం అంటే అన్నా ....అన్నా అంటే అభిమానం....అభిమానం పోటెత్తింది...అధికారమైనా...ప్రతిపక్షమైనా పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాభిమానాన్ని చూరొగన్న జననేత అన్నా వెంకట రాంబాబు...శనివారం అన్నా రాంబాబు జన్మదినం సందర్భంగా మార్కాపురం జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల నుంచి వేల సంఖ్యలో అభిమానులు మార్కాపురంలోని ఆయన నివాసానికి చేరుకుని ఆయనకు తమ అభిమానాన్ని చాటుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు....

మార్కాపురం జిల్లా కేంద్రంలో మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు జన్మదిన వేడుకలను శనివారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అన్నా రాంబాబు కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం అన్నా రాంబాబు నిదర్శనమని కొనియాడారు. అన్నా రాంబాబు జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకు మార్కాపురం పట్టణం, మండలం, కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచి పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, అన్ని మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, వివిధ విభాగాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకుల మధ్య కోలాహలంగా భారీ కేక్‌ను కట్ చేయించారు. అదే విధంగా గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, అన్నా రాంబాబు అనుచరులు, అన్నా రాంబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొన్ని గ్రామాలలో భక్తితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు నియోజకవర్గాల నుంచి అన్నా రాంబాబు నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు దాదాపు 5 నుంచి 6 వేల మంది జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. రాబోయే 2029 మార్కాపురం నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిపిస్తామని నినాదాలు పలికారు. అనంతరం అన్నా రాంబాబు మాట్లాడుతూ మీరు చూపిన ప్రేమకు, ఆప్యాయతలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి ఉంటానని తెలిపారు. మీరు తన పై పెట్టుకున్న నమ్మకానికి ప్రతి ఒక్కరికి 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకొని మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. (తరువాయి 4లో...)





## స్థలాల విషయంలో చట్టాలు చెబుతుంది ఇదే....

ఖాళీ ప్రయివేటు స్థలాలు, ప్రభుత్వ స్థలాలు,

సొసైటీ భూములు, ఇళ్ళు

వీటిలో ప్రయివేటు స్థలాలు, ఇళ్ళకు 12 ఏళ్ళు దాటితే

అనుభవిస్తున్న వారిదే భూమి, ఇళ్ళు

ప్రభుత్వ స్థలాల విషయంలో 30 ఏళ్ళ లోపు మాత్రమే

ప్రభుత్వానికి హక్కు ఉంటుంది

ఆ తర్వాత ప్రభుత్వానికి కూడా ఆ స్థలాలను

తీసుకునే హక్కు లేదు

పొదిలి హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీకి

సంబంధించి బైలా ప్రకారం

ప్రతి 3 నెలలకు ఓ సారి జనరల్ బాడీ సమావేశం

జరగాలి...

ఈ సమావేశంలో కూడా 1946లో ఏర్పడిన 15 మంది

సభ్యులు హాజరు కావాలి

అ తదుపరి 290 మందిలో 267 మంది సభ్యులు షేర్

హోల్డర్లు

ఈ సభ్యులు లేకుండా జరిగిన జనరల్

బాడీ సమావేశాలు అన్నీ నకిలీ సమావేశాలే

దాదాపు 36 ఏళ్ళ క్రితం అధికారిక సభ్యులతో

జనరల్ బాడీ జరిగిందని సమాచారం

మూడు నెలలకు ఓ సారి జరగాల్సిన జనరల్

బాడీ సమావేశం

జరక్కపోతే సొసైటీలు రద్దు....

1964 ల్యాండ్ లిమిటేషన్ యాక్టు....

1964లో రాజ్యాంగం చట్టం చేసిన ఆర్టికల్ 65,

ఆర్టికల్ 27, సెక్షన్ 27 తో

12 సంవత్సరాలు దాటిన ప్రయివేటు భూములు,

ఇళ్ళల్లో ఏ సొసైటీకి హక్కులుండవు....

పూర్తి వివరాలు రేపటి సంచికలో....

(ఓ రాధాకృష్ణ దాస్, షణ్ముఖ వెలుగు ఎడిటర్, ఆగస్టు 2...)

## రూ.8 లక్షల విలువైన 41 సెల్‌ఫోన్లు రికవరీ

బాధితులకు అందజేసిన సీఐ అజయ్‌కుమార్

సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ సమయంలోనే గుర్తింపు




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 2)**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రజలు పోగొట్టుకున్న,చోరీకి గురైన రూ.8 లక్షల విలువైన 41 సెల్‌ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సీఐ కె అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ఐటీ కోర్ బృందం, (తరువాయి 4లో...)




## భోగాపురం విమానాశ్రయం ఘనత జగన్ మోహన్‌రెడ్డిదే

### వైసిపి రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 2)**

భోగాపురం విమానాశ్రయం ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఒంగోలు విచ్చేసిన వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి రైతుల భూ సేకరణ సమస్యలు పరిష్కరించి, వారికి నష్టపరిహారం అందించి, భూమి పూజ చేసిన రోజునే రెండున్నర సంవత్సరాల కాలంలో ఎయిర్ పోర్ట్ పనులు పూర్తి చేయాలని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఆ ప్రకారమే ఇప్పుడు ప్రారంభోత్సవం జరిగిందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎయిర్పోర్ట్ మాత్రమే కాకుండా మూలపేట పోర్ట్, ఫిషింగ్ హార్బర్ వంటివి ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇవన్నీ ఇప్పుడు పర్తయ్యే దశలో ఉండగా వీటిని ప్రైవేటీకరించేందుకు నేటి కూటమి ప్రభుత్వం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన విమర్శించారు. అరటి, మామిడి, మిర్చి, శనగ, పత్తి ఏ పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధర దక్కిందా అని కూటమి ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. పొగాకు రైతుల పరిస్థితి కూడా దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోతే ధరల స్థిరీకరణ నిధి ద్వారా గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకుందని ఆయన గుర్తు చేశారు. పొగాకు రైతుల పక్షాన వైసిపి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఆకాశాన్ని మించిన అభిమానం...





# రూ.8 లక్షల విలువైన 41 సెల్‌ఫోన్లు రికవరీ

క్రైమ్ టీమ్ సంయుక్తంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈ సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం యర్రగొండపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ అజయ్‌కుమార్ బాధితులకు వారి సెల్‌ఫోన్లను అందజేశారు.

**ప్రజల ఫిర్యాదుల పై వేగంగా స్పందన**

ఈ సందర్భంగా సీఐ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, సాంకేతిక ఆధారాలతో తక్కువ సమయంలోనే 41 సెల్‌ఫోన్లను రికవరీ చేశామని తెలిపారు. ఇందుకు కృషి చేసిన పోలీసు సిబ్బంది, ఐటీ కోర్, క్రైమ్ బృందాలను ఆయన అభినందించారు.

**పోలీసులకు బాధితుల కృతజ్ఞతలు**

చోరీకి గురైన, పోగొట్టుకున్న తమ సెల్‌ఫోన్లు తిరిగి అందడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎస్పీ, సీఐ అజయ్‌కుమార్, ఎస్ఐ, పోలీసు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.







# జాతీయ పతాక రూపశిల్పి స్వర్గీయ పింగళి వెంకయ్య, ప్రసిద్ధ నాటక రచయిత రంగస్థలం నటుడు బళ్లారి రాఘవ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 2)

తీయ పతాక రూపశిల్పి స్వర్గీయ పింగళి వెంకయ్య, ప్రసిద్ధ నాటక రచయిత రంగస్థలం నటుడు బళ్లారి రాఘవ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశ్వనాథపురంలోని శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు కళావేదిక లో జరిగిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత తాసిల్దార్ చంద్రావతి మాట్లాడుతూ త్యాగజీవుల స్ఫూర్తితో ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని వారి సేవ తత్పరతతో ప్రతి ఒక్కరూ మెలగాలన్నారు. హబీబుల్లా బేగ్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు కరిముల్లా బేగ్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపకల్పన చేసి దేశ ప్రగతిని ఇనుమడింప చేశారన్నారు. బళ్లారి రాఘవ తన నటనా చాతుర్యంతో రంగస్థలం నటుడిగా, మంచి నాటక రచయితగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. కిరణ్మయి మాట్లాడుతూ భారతదేశ ప్రతిష్టను తన జెండా ద్వారా రూపి కల్పన చేసిన ప్రసిద్ధ వ్యక్తి వెంకయ్యని కొనియాడారు. నాగశ్రీ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో హబీబుల్లా బేగ్, గురవాచారి, రాంప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ప్రసూన, అపర్ణ,నాగమణి, తిరుపతమ్మ, పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# తాతా సత్యనారాయణకు శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 2)

వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీగా తాతా సత్యనారాయణను నియమిస్తు కేంద్ర పార్టీ కార్యాలయం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పొదిలి పట్టణానికి చెందిన ప్రముఖులు పలువురు ఆదివారం ఆయన నివాసానికి చేరుకుని ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాగులూరి సుబ్బరాయుడు, మాగులూరి సుధాకర్, కొత్త ప్రసాద్, జంజం ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో మరిన్ని పదవులు ఆశించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మొక్కనాటి ఆదర్శంగా నిలిచిన గ్రీన్ స్పోర్ట్స్ మ్యాన్ ఆఫ్ ఇండియా సయ్యద్ రఫీ



(షణ్ముఖ వెలుగు, కంభం ఆగస్టు 2)

ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మార్కాపురం జిల్లా కంభం మండలం లక్ష్మీకోట గ్రామం నివాసి గ్రీన్ స్పోర్ట్స్ మ్యాన్ ఆఫ్ ఇండియా సయ్యద్ రఫీ నంద్యాలలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణ పై తన బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితులకు బహుమతులు ఇవ్వడం కంటే ఒక మొక్కను నాటి ప్రకృతికి కానుకగా అందించడం ఎంతో గొప్పదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేటి మొక్కలే రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఫ్రెండ్షిప్ డేను పురస్కరించుకుని మొక్క నాటడం ద్వారా ప్రకృతితో స్నేహం చేయాలని ఆయన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీ, చిన్ననాటి స్నేహితులారు హరిణి, నేను సైతం అంటూ పాల్గొన్నారు.

# ఇంటింటికీ చేరుతున్న కూటమి ప్రభుత్వ అభివృద్ధి

## డోర్ టూ డోర్ ప్రచారంలో కో కన్వీనర్ షేక్ ఖాజావలి




(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 2)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సూచనలతో నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కందులాపురం పంచాయతీ బూత్ నెం.40 కో కన్వీనర్ షేక్ ఖాజావలి ఆదివారం ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అందించిన సేవలు, భవిష్యత్ అభివృద్ధి కార్యాచరణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ పనితీరు పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రజలు సైతం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి చూపుతూ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# కోడి పందేల పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

## 9 మంది అదుపులోకి, 5 కోళ్లు, 7 సెల్ ఫోన్లు, నగదు రూ.9500 స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ కమలాకర్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, సిబ్బంది దాడులు నిర్వహించారు. అక్రమ కోడి పందేల నిర్వహణపై ఒంగోలు టాస్క్‌ఫోర్స్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. సంతనూతలపాడు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మలంపాడు గ్రామ శివారులో చేపట్టిన దాడిలో కోడి పందేలు ఆడుతున్న 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 5 కోళ్ళు, 7 సెల్ ఫోన్లు, రూ.9,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారి పై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై స్థానిక పోలీసులకు, డయల్ 112కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. వారిని తదుపరి చర్యల నిమిత్తం సంతనూతలపాడు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

## జనసేన కార్యకర్త మువ్వ వెంకట సుబ్బయ్యకు నివాళులర్పించిన ఇమ్మడి కాశీనాథ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 2)

మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలం బీసీ కాలనీలో జూలై 29న జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన జనసేన పార్టీ కార్యకర్త మువ్వ వెంకట సుబ్బయ్య చికిత్స పొందుతూ ఆగస్టు 1న మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నివాసానికి చేరుకున్న మార్కాపురం జిల్లా జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్ మువ్వ వెంకట సుబ్బయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శిరిగిరి శ్రీనివాసరావు, కంభం వెంకట రమణ, బట్టగిరి మురళీధర్‌రెడ్డి, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మువ్వ వెంకట సుబ్బయ్యకు నివాళులర్పించారు.

## వైభవంగా పోలేరమ్మ అమ్మవారి 'ఆషాఢ సారె'





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 2)

మండలంలోని మున్నంవారిపాలెం నందు వేంచేసిన శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో ఆషాఢ మాస సారె మహోత్సవన్ని గ్రామంలోని మహిళ భక్తులు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాస సారె సమర్పణ మహోత్సవాల్లో భాగంగా శ్రీ రామలయ దేవస్థానం నుండి సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలు, పూలు, పండ్లు, గాజులు, చీర, నూతన వస్త్రాల సారెను వందలాది మహిళలు నెత్తిన పెట్టుకుని ఆషాఢ సారెను అత్యంత శోభాయమానంగా మేళతాళాలతో గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్ళి అమ్మవారికి సారె సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వేలాది మందికి ఉచిత అన్నధనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యవత పాల్గొన్నారు.

## కరేడు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 2)

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం కరేడు గ్రామంలోని బూత్ నెంబర్ 225 నందు ఆదివారం డోర్ టు డోర్ కాంపెయిన్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారికి వచ్చిన సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నేలటూరి ఆదాము, రేషన్ డీలర్ శ్రీనివాసులు, బూత్ ఇంచార్జ్ వెంకటరమణ, మల్లవరపు వెంకటరావు, కొల్లి లోకేష్, మావులూరి మన్మోహన్, మిరియం కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రాముని సేవలో బద్వేల్ భక్తజనం



### కోదండ రామాలయం పునర్నిర్మాణ సంబరాల్లో భాగంగా ఒంటిమిట్టకు పాదయాత్ర

### జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించిన టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 2)

పట్టణంలోని జంబవంత నగర్‌లో గత 15 సంవత్సరాలుగా నిలిచిపోయిన స్థానిక కోదండ రామాలయ పునర్నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు స్థానిక ప్రజల, దాతల విశేష సహాయ సహకారాలతో ఇటీవల విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ పుణ్యకార్యం పూర్తయిన సందర్భంగా తమ మొక్కులు తీర్చుకునేందుకు కాలనీవాసులు శ్రీ కోదండరామ స్వామి వారి క్షేత్రమైన ఒంటిమిట్టకు ఆధ్యాత్మిక పాదయాత్రను చేపట్టారు. ఆదివారం జంబవంత నగర్ కోదండ రామాలయం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్‌రెడ్డి జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గుర్రంపాటి వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిలిచిపోయిన ఆలయ పునర్నిర్మాణాన్ని కాలనీవాసులందరూ కలిసికట్టుగా పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. భక్తిశ్రద్ధలతో ఒంటిమిట్టకు పాదయాత్ర చేపట్టిన భక్తులపై ఆ శ్రీరాముని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, ప్రయాణం సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ



అభివృద్ధి కమిటీ సభ్యులు ముఖ్య అతిథి గుర్రంపాటి వెంగల్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, వారికి ధన్యవాదాలు తెలియజేశారు. దాదాపు 50 మందికి పైగా భక్తులు రామనామ స్మరణ చేసుకుంటూ ఒంటిమిట్ట వైపు ప్రయాణమయ్యారు. పాదయాత్రలో బయలుదేరిన పలువురికి బిజెపి నాయకులు అన్నం రెడ్డి అశోక్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగెల్‌రెడ్డి, పారిశ్రామికవేత సాహపురెడ్డి రాధాకృష్ణారెడ్డి, ఒక్కొక్క పూట భోజన వసతి కల్పించిన వారికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధానకార్యదర్శి సివి నాగేశ్వరరావు, పలువురికి బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వల్లంకొండు వెంకటరమణ, కెవి సుబ్బారావు, పబ్బతి చంద్రశేఖర్, సివి నాగేశ్వరరావు, పెద్ది సుధాకర్, రామకోటి రాజు, ఈగ సుబ్బారెడ్డి, పబ్బతి సత్యనారాయణ, పబ్బతి చక్రపాణి, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, జంబవంత నగర్ కాలనీ వాసులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ సేవల పై క్యూఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 2)



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందుతున్న సేవల పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చున్నారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పిజిఆర్ఎస్ పోర్టల్‌కు చేరుతుందన్నారు. అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పిజిఆర్ఎస్‌ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పిజిఆర్ఎస్‌లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## వాసవి మాత సన్నిధిలో వైభవంగా ఆషాడ మాస పూజలు, ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 2)

ూవాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం అమ్మవారి ప్రాంగణంలో పలువురు మహిళలకు గోరింటాకు శుభకార్యక్రమాన్ని చేపట్టారు. దీనితో పాటు మహిళలంతా కలిసి ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను అత్యంత ఉత్సాహంగా, ఘనంగా జరుపుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం పాల్గొన్న భక్తులకు, సభ్యులకు ప్రత్యేక అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి మరియు వనితా క్లబ్ ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ ప్రెసిడెంట్ భూపాలం రాఘవ, సెక్రటరీ చిందుకూరి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు, చాటుకోండు కోటేశ్వరమ్మ, సెక్రెటరీ చిప్పగిరి వెంకట సుబ్బమ్మలతో పాటు జిల్లా కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కెవి సుబ్బారావు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు కొలిశెట్టి నాగరాజా, మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లిదేవి, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి ట్రెజరర్ దేవతి లలిత, వల్లంకొండు శారద, పేర్ల కళ్యాణి, బచ్చు పార్వతమ్మ, నాగలక్ష్మి, వందవాసి ధనమ్మ, జూటూరు పద్మ, పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# 3న కలెక్టరేట్‌లో మీ కోసం

## జిల్లా కలెక్టర్ పి రాజా బాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)



ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజా బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించిన సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం 'సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు చేసిన ఫిర్యాదుల పరిష్కారంపై వారి అభిప్రాయాలను నేరుగా సేకరించి, పరిష్కార నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో ప్రదర్శించిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ను ఫిర్యాదుదారులు స్కాన్ చేసి తమ సమస్య పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ నమోదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణతో పాటు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందడంతో పాటు, సమస్య పరిష్కారమైన అనంతరం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను నమోదు చేసి ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# దళిత కాలనీల్లో వివక్షతపై పోరుకు ప్రజాసంఘాల పిలుపు

**ఒంగోలు 25 కాలనీల్లో సమస్యలపై సర్వేలో ఆందోళనకర అంశాలు**
**4న మున్సిపల్ కార్యాలయం,**
**7న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)**

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినా ఒంగోలు నగరంలోని దళిత కాలనీల్లో సామాజిక, ఆర్థిక, పౌర సదుపాయాల విషయంలో వివక్షత కొనసాగుతోందని కెవిపిఎస్, సీఐటీయూ, ఐద్వా, డివైఎఫ్ఐ, ఆవాజ్ తదితర ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 4న ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద, 7న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆదివారం స్థానిక ఎల్బీజీ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత నెల 16 నుంచి 26వ తేదీ వరకు 'సామాజిక శంఖారావం' పేరుతో నగరంలోని దళితులు అధికంగా నివసించే 14 డివిజన్ల పరిధిలోని 31 ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహించామని తెలిపారు. అందులో 25 కాలనీల్లో అనేక రూపాల్లో కుల వివక్షత, అ.వృద్ధి అసమానతలు స్పష్టంగా బయటపడినట్లు చెప్పారు. దళిత కాలనీల్లో తాగునీటి సరఫరాలో తీవ్ర వివక్షత కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లో గంటకు పైగా రక్షిత మంచినీరు అందుతుండగా, దళిత కాలనీల్లో కేవలం 20 నిమిషాలపాటు, అదీ అర్ధరాత్రి వేళల్లో మాత్రమే నీరు విడుదల చేస్తున్నారని విమర్శించారు. శివారు కాలనీల్లో వారానికి ఒక్కసారే ట్యాంకర్ల ద్వారా పరిమితంగా నీరు అందించడం అత్యంత దుర్భర పరిస్థితికి నిదర్శనమన్నారు. దళితులు నివసించే ప్రాంతాల్లో సరైన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నిల్వ ఉండటం, దోమలు పెద్ద ఎత్తున ప్రబలడంతో ప్రజలు తరచూ వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. పాఠశాలల విలీనంతో నివాస ప్రాంతంలో బడులు అందుబాటులో లేక పేద విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లలేక చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రగతినగర్ వంటి ప్రాంతాల్లో పాఠశాల లేక చిన్నారులు పాత జాతీయ రహదారి దాటి రెండు కిలోమీటర్ల దూరంలోని రామ్‌నగర్ పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. నగరంలో దళితులకు అద్దెకు ఇళ్లు ఇవ్వడానికి అగ్రకులాల వారు నిరాకరిస్తున్నారని, 25 నుంచి 30 ఏళ్లుగా నివసిస్తున్న పేదలకు ఇప్పటికీ ఇంటి స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం 20 వేల మందికి ఇచ్చిన సెంటు స్థలం హామీ పత్రాలు అమలు కాలేదని, ప్రస్తుత ప్రభుత్వం రెండు సెంట్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఒక్కరికీ స్థలం కేటాయించలేదని విమర్శించారు.




స్మశానవాటికలు, పార్కులు, ప్రజా స్థలాల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో పేదల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోవడంతో, ప్రైవేట్ రంగంలోనూ అవకాశాలు లేక దళిత యువత రాడ్ బెండింగ్, పెయింటింగ్, స్విగ్గీ, జొమాటో వంటి అసంఘటిత రంగ పనులపై ఆధారపడుతున్నారని చెప్పారు. ఆవాజ్ నాయకుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఏ ఒక్కరికి కూడ వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. దళిత కాలనీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 4న మున్సిపల్ కార్యాలయం, 7న తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాలకు బాధిత ప్రజలంతా పెద్దఎత్తున హాజరుకావాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో సీఐటీయూ కో కన్వీనర్ బివి రావు, డివైఎఫ్ఐ నగర అధ్యక్షుడు పి కిరణ్, కెవిపిఎస్ నగర నాయకుడు ఎద్దు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 2)**

కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పెద్దారవీడు మండలం కర్రోల గ్రామంలో టిడిపి గ్రామ నాయకుడు పాలంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం-సంక్షేమం-అభివృద్ధి" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ టీడీపీ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, యువ నాయకులు, మంత్రి నారా లోకేష్, దిశానిర్దేశంలో కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో సాధించిన ప్రగతిని వివరించారు.

# కుక్కను తప్పించబోయి బోల్తాపడిన ఆటో

## ఐదుగురికి తీవ్ర గాయాలు
## పలువురికి స్వల్ప గాయాలు
## ఆటోలో మొత్తం 16 మంది కూలీలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 2)**

ఎర్రగొండపాలెం మండలం నర్సాయపాలెం గ్రామంనకు చెందిన కూలీలు ప్రకాశం జిల్లా దర్శికి పని నిమిత్తం వెళ్తూ ఉండగా మార్గమధ్యంలో మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండలం రామసముద్రం ఎస్సీ కాలనీ మలుపు వద్ద ఆటో బోల్తా ఆటో లో ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న దగ్గరలోని 108 త్రిపురాంతకం అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్ళినారు. అందులో ఐదుగురికి తీవ్రమైన గాయాలయ్యాయి. వైద్యం నిమిత్తం వెంటనే ఎర్రగొండపాలెం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. దమ్మలపాటి బాలయ్యకు (31) కుడికాలు నడుము తలకి తీవ్ర గాయాలయ్యాయి. పి మస్తానమ్మ, ఎన్ వెంకట లక్ష్మమ్మ(36), పి మస్తానమ్మ(30), పాశం ముసలయ్య (60), కె మస్తానమ్మ (25), వీరి నలుగురికి తలకు, చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరందరికీ అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి దగ్గరలోని ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాల లో చేర్చడం జరిగింది. మెరుగైన వైద్యం కోసం వేరే హాస్పటల్ తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో సుమారు 16 మంది కూలీలు కలరు. 108 సిబ్బంది ఈఎంటి వెన్న గాలిరెడ్డి, పైలెట్ దూపాటి శ్రీను సేవలందించారు.







# బ్లింకిట్ కంపెనీ స్టోర్ వద్ద ఆన్లైన్ గిగ్ కార్మికులు నిరసన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)**

స్థానిక కొత్త కూరగాయలు మార్కెట్ నందు బ్లిం కిట్ కంపెనీ స్టోర్ వద్ద ఆన్లైన్ గిగ్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బ్లిం కిట్ కంపెనీ స్టోర్ మేనేజర్లు కొర్నేపాటి రఘుబాబు కార్మికుడు ఐడి అన్ బ్లాక్ చేసి , డెలివరీ బాయ్ గా ప్రమోట్ చేయకుండా ఐడి అన్బ్లాక్ లో పెట్టి బెదిరింపు చర్యలు చేపట్టడం జరిగింది. కొర్నిపాటి రఘుబాబును ఐడి బ్లాక్ ను తీసివేయాలని ప్రమోట్ చేయాలని నినాదాలు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్లు టీ మహేష్ బి వి రావు మాట్లాడుతూ బ్లింకిట్ కంపెనీ స్టోరీ నందు పనిచేస్తున్న గిగ్ కార్మికుడు కార్మికుడు కొర్నిపాటి రఘుబాబును ఈరోజు హ్యాపీ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా క్లస్ట మారు పూల మొక్కను ఆన్లైన్లో బుక్ చేశారు ఈ నేపథ్యంలో పూల మొక్క నాసికంగా ఉందని కారణంతో క్లస్మరు రిటన్ పెట్టడం జరిగింది .ఈ విషయం తెలిసిన స్టోర్ మేనేజర్లు కొర్నెపాటి రఘుబాబు పై విధుల్లో ఆపటం సరైన పద్ధతి కాదని దుర్మార్గ చర్యని అన్నారు. అక్కడున్న మేనేజర్లతో చర్చలు జరిపిన సందర్భంలో కూడా వారం రోజులు అతని విధుల్లో తీసుకోవాలంటే వారం రోజులు పట్టింది అప్పుడు దాకా మేము తీసుకోమని బెదిరింపు చర్యలు చేపట్టడం జరిగింది . ఇది విన్న కార్మికులు అక్కడే బేటా ఇచ్చి గిగ్ కార్మికులు విధుల్ని బహిష్కరణ చేస్తున్నామని ఆన్లైన్లో వర్కును గిగ్ కార్మికులు మధ్యాహ్నం 1:00 నుండి 4:30 దాకా విధులను బహిష్కరణ చేశారు .ఆన్లైన్ డెలివరీలు ఆపేయడం జరిగింది. తర్వాత అక్కడున్న మేనేజర్లు ఐడి బ్లాక్ ను తీసేసి కార్మికుడు 4:30 గంటలకు తర్వాత కొరెపాటి రఘుబాబు విధుల్లోకి తీసుకుని జరిగింది .ఇది కార్మికుల ఐక్య పోరాటం అని పోరాట సాధించారని తెలియజేశారు . గిగ్ కార్మికులు ,ఉపాధి భద్రతను కల్పించాలని, డెలివరీ చార్జీలని పెంచాలని, మేనేజ్మెంట్ మేనేజర్లు అధికారులు వేధింపులు ఆపాలని వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిగ్ కార్మికులు శివ, వెంకటేష్, సూర్య, సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి చొరవతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం



## దెబ్బతిన్న బీటీ రోడ్డుకు తాత్కాలిక ఉపశమనం
### యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి

**(షణ్ముఖ వెలుగు, కారంచేడు, చిన్నగంజాం, ఆగస్టు 2)**

సంతరావూరు-రంగప్ప నాయుడు వారిపాలెం మధ్య రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. సంతరావూరు, నందిగుంట పాలెం, రంగప్ప నాయుడు వారిపాలెం, స్వర్ణ కారంచేడు మీదుగా చీరాలకు నిత్యం రాకపోకలు సాగుతుంటాయి. గతంలో సంభవించిన భారీ వరదల నేపథ్యంలో ఈ కీలక రహదారి తీవ్రంగా దెబ్బతింది. గుంతలమయంగా మారిన ఈ రోడ్డుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో దెబ్బతిన్న ఈ బీటీ రోడ్డుకు యుద్ధప్రాతిపదికన గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ ఉపశమన చర్యలుగా ఈ పనులు చేపట్టారు. ఎమ్మెల్యే చొరవతో చేపట్టిన ఈ పనులు ప్రస్తుతం పూర్తికావడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇక శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ రహదారిని పూర్తిస్థాయిలో బీటీ రోడ్డుగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే ఏలూరి చొరవతో ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరైన వెంటనే శాశ్వత రహదారి నిర్మాణ పనులు చేపడతామని అధికారులు తెలిపారు. వరదల్లో దెబ్బతిన్న ఈ కీలక రహదారి పునర్నిర్మాణంతో స్వర్ణ కారంచేడు, చీరాల మార్గంలో రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు ఊరట లభించనుంది.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం ట్రస్ట్ సభ్యుడు

### జెస్టాది చిన్న ఓబులేసుకు ఐలమ్మ అవార్డు 2026





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)

నెల్లూరులోని రోటరీ క్లబ్ వేదికగా ఆదివారం నిర్వహించిన స్వాతంత్ర సమరయోధుల జాతీయ పురస్కారాలు-2026 కార్యక్రమంలో మండలం, కడప జిల్లాకు చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం ట్రస్ట్ సభ్యుడు జెస్టాది చిన్న ఓబులేసుకి ఐలమ్మ అవార్డు-2026 ప్రధానం చేశారు. స్వర్గీయ పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా యం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. సమాజ సేవ, ప్రజాహిత కార్యక్రమాల్లో విశేష సేవలు అందించిన వారికి ఈ జాతీయ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ బాలసాహిత్య రచయిత గద్వాల సోమన్న, ఎం లీలా కృష్ణమోహన్, కే7 ఇన్ఫోటెక్ సంస్థ సీఈవో అర్థాల కేశవులు, నాగేశ్వరరావు, ముఖ్య అతిథులుగా హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ సందర్భంగా జెస్టాది చిన్న ఓబులేసుకి అవార్డును అందజేసి సన్మానించారు. ఆయనకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు, మైదుకూరు మండలం కడప జిల్లాకు గర్వకారణమని పలువురు కొనియాడారు.

## స్మార్ట్‌ఫోన్ ప్రపంచంలో సరికొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తున్న సాంసంగ్ ఫోన్ ఆవిష్కరించిన డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, పోతినేని శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)



మరోసారి అత్యాధునిక టెక్నాలజీతో వినియోగదారులను ఆకట్టుకునేలా కొత్త మోడల్స్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 8తో పాటు అధునాతన మొబైల్స్, స్మార్ట్ వాచ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. కర్నూల్ రోడ్డులోని సాంసంగ్ షోరూంలో జరిగిన



కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య నూతన మోడల్స్‌ను లాంఛనంగా ప్రారంభించారు. టెక్నాలజీ రంగంలో తనదైన ముద్ర వేస్తున్న సాంసంగ్, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరికొత్త మోడల్స్‌తో ముందుకు వచ్చింది. ఇప్పటికే అనేక రకాల మోడల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన సాంసంగ్, తాజాగా జెడ్ ఫోల్డ్ 8, అల్ట్రా ప్రో, క్లిప్, వాచ్ 9, అల్ట్రా 2 వంటి నూతన ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. కర్నూల్ రోడ్డులోని సాంసంగ్ షోరూంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య నూతన మొబైల్స్, సాంసంగ్ వాచ్‌లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సాంసంగ్ అత్యాధునిక ఫీచర్లతో కొత్త మోడల్స్‌ను తీసుకురావడం అభినందనీయమన్నారు. కొత్త తరం మొబైల్స్, స్మార్ట్ వాచ్‌లను వినియోగదారులు సద్వినియోగం చేసుకుని తమ వ్యక్తిగత అవసరాలతో పాటు వ్యాపార అభివృద్ధికి ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), నెల్లూరు సుబ్బయ్య సన్స్, సాయి, దేవేందర్, తదితర అతిథులు పాల్గొన్నారు.

## డాక్టర్ పి ఆనంద్ మిని స్టేడియంలో

# శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

ప్రతి నెల మొదటి ఆదివారం వాకర్స్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ ఆదివారం సౌత్ బైపాస్ జంక్షన్‌లోని డాక్టర్ పి ఆనంద్ మిని స్టేడియంలో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జి రాజరాజేశ్వరి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది పేషెంట్లు పాల్గొని ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, హెచ్‌బి, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, ఆధునిక కంటి పరీక్షలు, పాదాల నరాల స్పర్శ పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్షలు, పంటి పరీక్షలు లాంటి సుమారు ఏడు వేల రూపాయల విలువగల పరీక్షలు ఉచితంగా పొందారు. అనంతరం కరాటే, యోగా సాధన చేస్తున్న 75 మంది విద్యార్థులకు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులు, దంత వైద్య



నిపుణులు, కంటి వైద్య నిపుణులు ప్రత్యేక ఆరోగ్య సూచనలు అందించారు. పిల్లల ఎదుగుదల, పోషకాహారం, దృష్టి లోపాలు, దంత సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరం నందు సీనియర్ చీఫ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీ కృష్ణ, ప్రముఖ జనరల్ మెడిసిన్ అండ్ డయాబెటాలజీ వైద్య నిపుణులు సానల ధీరజ్ బాబు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ పురాణపు మహిత, సీనియర్ కన్సల్టెంట్ జనరల్ అండ్ లాపరోస్కోపిక్ సర్జన్ , మినిమల్ యాక్సెస్ సర్జరీ స్పెషలిస్ట్ డాక్టర్ పిన్నక ప్రశాంత్, చిన్న పిల్లలు, పురిటి బిడ్డల వైద్య నిపుణులు డాక్టర్ కలంకుంట్ల గంగా సాగర్‌రెడ్డి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, దంత వైద్య నిపుణులు డాక్టర్ కగ్గా, చైతన్య ప్రియ అందరినీ పరీక్షించి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేష్ పల్లా , వైద్య సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కడప జిల్లా ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షుల 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 2)



కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ-ధనలక్ష్మి దంపతుల 26వ వివాహ మహోత్సవ వేడుకలు ఆదివారం నాడు బంధుమిత్రులు, స్నేహితుల సమక్షంలో అత్యంత ఘనంగా జరిగాయి.

**ఫ్రెండ్‌షిప్ డే వేళ...**

స్నేహితుల నడుమ వేడుకలు ఈ వేడుకలను కూర్గ్ బ్యాచ్ కమిటీ ప్రతినిధులు, మరియు ఫ్రెండ్స్ తో కలిసి ప్రత్యేక శ్రద్ధతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట సురేష్ బాబు - జయప్రదాదేవి, పత్తి నాగేంద్ర ప్రసాద్ - హేమలత, తులసి వెంకట శివ నారాయణ సతీమణి ఇందుమతి, పత్తి వెంకట నరసింహారావు - వరలక్ష్మి, మెంటా వెంకట నాగేంద్ర - సౌజన్య, పబ్బతి చక్రపాణి - శ్రీదేవి, జన్నలగడ్డ సుధాకర్ - రాధ, సివి నాగేశ్వరరావు - దేవి, పబ్బతి చంద్రశేఖర్ - వరలక్ష్మి, పబ్బతి సత్యనారాయణ - శ్రీదేవి, పలువురు ముఖ్య అతిథులు హాజరై దంపతులకు కేక్ కట్ చేయించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే రోజు అంతర్జాతీయ స్నేహితుల రోజు (ఫ్రెండ్షిప్ డే) కూడా కావడంతో హాజరైన మిత్రులందరూ ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ అందరి అభిమానాన్ని సంపాదించుకున్న వల్లంకొండు వెంకటరమణ దంపతులు ఇలాంటి వివాహ వార్షికోత్సవ వేడుకలను మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

**హాజరైన మిత్రులు, ఆత్మీయులు**

**ఆత్మీయ విందు-వెల్లువెత్తిన శుభాకాంక్షలు :** ఈ సందర్భంగా హాజరైన స్నేహితులు, బంధువులకు జిల్లా సంఘం అధ్యక్షులు ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు ఆర్‌వివిఎస్ ప్రముఖులు, నాయకులు, ఆత్మీయులు, బంధుమిత్రులు ఫోన్ కాల్స్, వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా వెంకటరమణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ, వేడుకను ఇంత ఘనంగా నిర్వహించిన కూర్గ్ బ్యాచ్ సభ్యులకు వల్లంకొండు వెంకటరమణ ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లంకొండు రాఘవేంద్ర అని శివసాయి, ఈవెంట్ సాయి, బండారు సురేష్, బాబు, పత్తి హరీష్, వంశీ, కొలిశెట్టి సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.









## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు





(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 2)

ఈ నెల 2వ తేదీ ఆదివారం మండలంలోని పడమర కట్టకింద పల్లి అంగనవాడి కేంద్రం నందు "ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు"లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్వతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి నుండి వచ్చే పసుపు రంగు ముర్రుపాలు (కొలస్ట్రం) ను పట్టించాలని అవి నవజాత శిశువుకు తొలి టీకావలె పనిచేసి వ్యాధినిరోధక శక్తిని పెంపొందించి వ్యాధుల బారి నుండి కాపాడతాయని, శిశువుకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తదుపరి అనుబంధ పోషకాహారంతో పాటు 2 సంవత్సరాలు అంతకుమించి కూడా తల్లి పాలు ఇవ్వవచ్చునన్నారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ మొదలగు వ్యాధుల బారిన పడకుండా రక్షిస్తాయన్నారు. ఉద్యోగం చేస్తూనే తల్లిపాలను కొనసాగించ వచ్చునని, తల్లిపాలు ఇవ్వడం ప్రకృతి ప్రసాదించిన వరమన్నారు. తల్లిపాల వల్ల శిశువుకు, తల్లికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలను, శిశువుకు అనుబంధ పోషకాహారము ఎన్నిసార్లు, ఏమేమి ఇవ్వాలో, తల్లిపాల ఆవశ్యకతను గురించి అవగాహన కల్గించారు. తల్లిపాలను ప్రోత్సహిద్దాం, తల్లిపాలే ముద్దు-డబ్బా పాలు వద్దు, తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడదాం అని ప్రతిజ్ఞ చేశారు. తదుపరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు షేక్ రజియా బేగం, ఎన్‌వికే ఫణికుమారి, జివి కృష్ణవేణి, సహాయకురాలు జి మల్లేశ్వరి, షేక్ రజి మున్నీసా, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఇంటికి చేరిన కిడ్నాప్ కు గురైన మాదిగ బాలిక వెల్లడించిన దళిత నేత నీలం నాగేంద్ర

## ఉలవపాడు ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం దళిత నేత నీలం నాగేంద్రరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)
మే నెల 28వ తేదీన కిడ్నాప్ కు గురైన ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన మర్లపాటి రోదియా మైనర్ కుమార్తె దళిత నేత నీలం నాగేంద్రరావు న్యాయపోరాటంతో రెండు నెలల తర్వాత ఇంటికి చేరింది. మాదిగ కులానికి చెందిన మర్లపాటి రోదియా కుమార్తె, ఇంటర్ చదివిన కుమార్తె ను పక్క కాలనీలోని పాలకీర్తి వెంకటరావు అను యువకుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి తీసుకొని వెళ్ళిపోయాడు. ఈ ఘటన ఉలవపాడు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 66/26 బాలిక మిస్సింగ్ కేసుగా నమోదయింది. ఉలవపాడు ఎస్ఐ సుబ్బారావు బాలిక ఆచూకీ కనుగొనకుండా బాలిక తల్లిదండ్రులను, బంధువులను అవమానకరంగా మాట్లాడి బెదిరించి కిడ్నాపర్ కు సహాయ పట్టాడు. ఉలవపాడు ఎస్ఐ తమను అవమానిస్తూ, బెదిరిస్తూ వేధిస్తున్నాడని కిడ్నాపర్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నాడని కందుకూరు సిఐ అన్వర్ భాష, కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం నకు రోదియా బంధువులు ఫిర్యాదు చేసినా ఉలవపాడు ఎస్ఐ అవమాన అరాచక వైఖరికి వారు కూడా వంత పాడారన్నారు. 50 రోజుల తర్వాత దళిత నేత నీలం నాగేంద్రరావును రోదియా బంధువులు న్యాయం కోసం ఆశ్రయించారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలసి ఫిర్యాదు. చేసిన రోదియా బాధితులకు న్యాయం జరగలేదు. అంతటా నీలం నాగేంద్రరావు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయించారన్నారు. కానీ ఉలవపాడు ఎస్ఐ హైకోర్టు న్యాయవాదిని కూడా మేనేజ్ చేసి ఆ కేసును డిస్పోస్ చేయించాడన్నారు. 55 రోజుల తర్వాత తప్పని పరిస్థితుల్లో ఉలవపాడు ఎస్సై బాలిక మిస్సింగ్ కేసుని కిడ్నాప్ కేసుగా మార్చాడన్నారు మరల నీలం నాగేంద్రరావు కిడ్నాపర్ను అరెస్టు చేయాలని ఉలవపాడు ఎస్ఐ ని సస్పెండ్ చేయాలని ఉలవపాడు పోలీస్ స్టేషన్ ముందు బాలిక బంధువులతో కలసి గత ఆదివారం జూలై 26వ తేదీన ఉలవపాడు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేశారు.గత్యంతరం లేక ఉలవపాడు ఎస్సై జులై 31వ తారీఖున కిడ్నాప్ కేసుకు తోడు ఫోక్సో యాక్ట్ 6 జత చేసి వెంకట్రావును జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దర్శి డిఎస్పి బాల మురళీకృష్ణ అరెస్టు చూపించారన్నారు. మైనర్ బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచగా చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో శనివారం కమిటీ సభ్యులు విచారించి బాలికను బాలిక తల్లిదండ్రులకు వద్దకు వెళతానని చెప్పడంతో బాలిక స్వగ్రామమైన వీరేపల్లికి పంపించారన్నారు. ఆదివారం సాయంత్రం కిడ్నాప్ కు గురైన కుమార్ తల్లి రోదియా కుటుంబ సభ్యులను ఉలవపాడు మండలం వీరేపల్లి వచ్చి నీలం నాగేంద్రరావు పరామర్శించారు. పోలీసుల వైఖరితో ఆశలు వదులుకొని ఇంటికి రాధనుకున్న తమ కుమార్తె తమ చెంతకు చేరటంతో రోదియా కుటుంబ సభ్యులు దళిత నేత నీలం నాగేంద్రరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రోదియా కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# 52 మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 2)
కనిగిరి నియోజకవర్గంలోని అమరావతి గ్రౌండ్స్ నందు గౌరవ కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి 52 మంది లబ్ధిదారులకు సుమారు రూ.32 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరుకు కృషి చేసి తమకు అండగా నిలిచిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.

# తెలుగు నాటకరంగ మహనీయుడు బళ్లారి రాఘవ ఘన నివాళులర్పించిన ప్రకాశం జిల్లా పోలీసులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)
తెలుగు నాటక రంగ పితామహుడు, సహజ నటనకు ఆద్యుడు, నాటక సంస్కర్త తాడిపత్రి రాఘవాచార్యులు (బళ్ళారి రాఘవ) జయంతి సందర్భంగా ఆదివారం ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) యుగంధర్ బాబు, పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తెలుగు నాటక రంగంపై తనకు ప్రత్యేక ఆసక్తి ఉందని తెలిపారు. తెలుగు నాటక రంగ అభివృద్ధికి విశేష సేవలందించిన గొప్ప రంగస్థల నటుడు బళ్లారి రాఘవ సహజ నటనకు ప్రాధాన్యతనిస్తూ, నాటకాన్ని కేవలం వినోద సాధనంగా కాకుండా సామాజిక చైతన్యాన్ని పెంపొందించే శక్తివంతమైన వేదికగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. కళను సామాజిక మార్పుకు సాధనంగా వినియోగించి, తెలుగు నాటక రంగానికి కొత్త దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా బళ్లారి రాఘవను కొనియాడారు. ఆయన గొప్ప న్యాయవాది కూడా అని గుర్తు చేస్తూ, అలాంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి,

# యువతకు హనుమంతుడు ఆదర్శం

## చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద శ్రీగిరి చిన్మయ బాల విహార్ విద్యార్థులకు త్వరలో సంగీతం నృత్యం భజన సంకీర్తనలు వంటి అంశాలలో శిక్షణ శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)
యువతకు హనుమంతుడు ఆదర్శం అని చిన్మయ మిషన్ ప్రభోదకులు స్వామి సత్యాత్మానంద అన్నారు. ఆదివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో ఏర్పాటైన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద పాల్గొని విద్యార్థులకు హనుమంతుని గుణగుణాలు ధైర్య సాహసాలు పౌరుష ప్రతాపాల గురించి వివరించారు. సంభాషణా చాతుర్యం క్రమశిక్షణ సత్ప్రవర్తన వినయ విధేయతలు పెద్దలను తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, ధైర్య సాహసాలను కలిగి ఉండటం ఎన్ని అవరోధాలు ఎదురైనా అనుకున్న కార్యాన్ని సమర్థవంతంగా పూర్తి చేయడం మంచి విషయాలను గ్రహించడం, చెడు స్నేహాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం, అహంకారాన్ని గర్వాన్ని దరి చేరనివ్వకుండడం ఇంద్రియ నిగ్రహం యుక్తాయుక్త విచక్షణ వంటి విషయాలలో నేటి యువత జ్ఞాన గుణ సాగరుడు శ్రీ రామ చంద్రునికి పరమ భక్తుడునైన హనుమంతుని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంభాషణాచాతుర్యం విషయంలో హనుమంతుని ప్రజ్ఞను శ్రీరాముడు ఎంతగానో మెచ్చుకున్నాడని వివరించారు. సంభాషణాచాతుర్యం సౌశీల్యం వంటి విషయాలలో ప్రతి ఒక్కరూ ముఖ్యంగా నేటి యువత హనుమంతునితో పాటు స్వామి వివేకానంద వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రబోధించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి మాట్లాడుతూ శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో విద్యార్థులకు భజన సంకీర్తనలు సంగీతం నృత్యం వంటి విషయాలలో శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com